# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 14 మే, 2026 | పేజీలు : 06





## సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

కమిషనర్ బి.శరత్ చంద్ర

2



# మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలి

### చందుపట్ల మహిళలకు రూ.15లక్షల ముద్ర రుణాలు

### జిల్లా అదనపు కలెక్టర్ వై.అశోక్‌రెడ్డి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా ఎదిగి కుటుంబాభివృద్ధితో పాటు సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా అదనపు కలెక్టర్ వై.అశోక్‌రెడ్డి అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామ మహిళలకు జ్యూట్ బ్యాగ్‌ల తయారీ ద్వారా ఉపాధి కల్పించే లక్ష్యంతో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో దాదాపు రూ.15 లక్షల ముద్ర రుణాలను మంజూరు చేశారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రుణ మంజూరు ఉత్తర్వులను మహిళలకు పంపిణీ చేశారు. మొత్తం 35 మంది మహిళలకు జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో ప్రత్యేక శిక్షణ అందించగా, అందులో 22 మందికి ముద్ర రుణాలు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో జ్యూట్ బ్యాగ్‌లకు మంచి డిమాండ్ ఉందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన ఆదాయం పొందాలని అదనపు ఆయన సూచించారు. స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు చిన్న పరిశ్రమలు స్థాపించి ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు బ్యాంకులు చేయూతనందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, ఎస్‌బీఐ డైరెక్టర్ షియాజీ రాయ్, చందుపట్ల సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి, వాల్యా నాయక్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు పాటించాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 ప్రకారం జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి, ఘన వ్యర్థాల నిర్వహణకు శానిటేషన్ ప్లాన్‌ను గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు ప్రతిపాదనలు సిద్ధం చేసి 15 రోజుల్లోగా యాక్షన్ ప్లాన్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సాలిడ్ వేస్ట్ డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి వ్యర్థ ఉత్పత్తిదారుడు ఘన వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యం కలగకుండా నివారించుటకు లేదా తగ్గించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఉత్పత్తి అయ్యే చోటనే నాలుగు వేర్వేరు విభాగాలుగా అవి తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలు వేరు చేయాలన్నారు. ఘన వ్యర్థాలను వీధులలో, బహిరంగ ప్రదేశాలలో, ఇంటి బయట, కాలువల్లో లేదా నీటి వనరులలో వేయరాదు, కాల్చరాదు, పాతి పెట్టరాదన్నారు. అన్ని గేటెడ్ కమ్యూనిటీలు, సంస్థలు, అన్ని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, మార్కెట్ అసోసియేషన్లు, హోటల్లు, రెస్టారెంట్లు ఈ నియమాలను స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు భాగస్వామ్యంతో తప్పక పాటించాలి అన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను ఎస్‌డబ్లుఎం రూల్ 2026 ప్రకారం ఘన వ్యర్థాలలో కలపరాదన్నారు. సహజంగా కుళ్లిపోయే వ్యర్థాలను తమ ప్రాంగణంలోనే కంపోస్టింగ్ లేదా బయో మెతనేషన్

తరువాయి 2లో...



2

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

# ప్లానర్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా వద్ద కూనూర్ గ్రామానికి చెందిన పాశం ధనుష్‌కి చెందిన ప్రముఖ ప్లానర్స్ నూతన కార్యాలయాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ ఛైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి, గ్రామ సర్పంచ్ పాశం శివానంద్, ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా శుద్ధి చేసి నిర్వహించాలన్నారు. మిగిలిన అవశేష వ్యర్థాలు స్థానిక సంస్థలు, మున్సిపాలిటి వారు సూచించిన విధంగా వ్యర్థాలు సేకరించే వారికి లేదా ఏజెన్సీలకి అప్పగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ శిరీష, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, మున్సిపల్ కమీషనర్లు సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాసు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం చామలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కాటం శ్రీనివాసులు సోదరుడు కాటం పార్వతమ్మ వెంకటయ్యల కుమార్తె వివాహం బుధవారం మండల పరిధిలోని బంగారిగడ్డలోని ఎస్ఆర్‌బి గౌడ్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నూతన వధువరులు స్వాతి (అశ్రుత) రమేష్‌లను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, ఎఎంసి వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి సుష్మావెంకన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్, పన్నాల లింగయ్య, బుషిపాక వాసు, చామలపల్లి సర్పంచ్ ముదిగొండ ఆంజనేయులు, ఆబ్బనబోయిన అంగయ్య యాదవ్, ఎండి సుజాఉద్దీన్, ఇర్గి రాజు, బోయపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నల్లగొండ నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ బి.శరత్ చంద్ర సూచించారు. బుధవారం నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో సెక్షన్ హెడ్‌లు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, టీఎంసీలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మేప్మా రిసోర్స్ పర్సన్స్ శానిటరీ జవాన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ముఖ్యంగా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్ నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. ఈ ప్రక్రియను ఆదివారం నాటికి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, మేప్మా సిబ్బంది, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో జీవితం పరిపూర్ణం

### శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి

### హాలియా రామాలయంలో ఘనంగా రాముని పట్టాభిషేక కార్యక్రమం



**ప్రజాపక్షం/హాలియా :** ప్రతి మనిషికి ఆధ్యాత్మికత చింతలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవుడు గుడిలో ఉన్నా ఇంటిలో ఉన్నా మానవుడికి పూర్తి రక్షణ ఉంటుందని పూజ్య గురువు శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. హాలియాలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీరాముని పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన తన మంగళ శాసనములను ప్రజలకు వివరించారు. హాలియా రామాలయాన్ని ఇంత గొప్పగా తీర్చిదిద్దిన పాలకవర్గ సభ్యులు ధన్యులన్నారు. అంతకు ముందు త్రిపురారం మండలం బొర్రాయిపాలెం గ్రామంలో జరిగిన శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమాలకు హాజరై మంగళ శాసనములను అందించారు. కార్యక్రమంలో మాజీ సీఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి దంపతులు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి భద్రాచల దేవస్థానం ఆస్థాన పండితులు దూదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు టిటిడి దాస సాహిత్య ప్రాజెక్ట్ విశేషాదికారి ఆనంద తీర్థచార్యులు స్థపతి ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ ఆలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు చిట్టిపోలు యాదగిరి, వర్కాల సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, చిట్టిపోలు శ్రీదేవి, పిల్లి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేయాలి

### జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** పోలీస్ శాఖలో పదోన్నతులు అనేవి కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా అర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఆర్ ఎస్‌ఐలు హతిరామ్, వెంకటరాములుకు రిజర్వ్‌సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి లభించిన సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పదోన్నతి పొందిన అధికారులకు స్టార్‌లను అందజేసి అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు అనేవి కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు, ఆర్‌ఐ సంతోష్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో టియుడబ్ల్యూజె ముందంజ



**ప్రజాపక్షం/చిట్యాల :** పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడంలో టియుడబ్ల్యూజె యూనియన్ ముందంజలో ఉంటుందని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయ్యన్న అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన యూనియన్ మండల సర్వసభ్య సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడియేషన్‌ల మంజూరు విషయంలో చొరవ తీసుకుని అనేక మంది జర్నలిస్టులకు కార్డులు ఇప్పించడం జరుగుతుందన్నారు. గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో అక్రిడిటేషన్లు జారీ అవుతున్న విషయాన్ని పాత్రికేయులు గమనించాలన్నారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని సంభందిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో యూనియన్ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారని, త్వరలోనే ఇండ్లు, ఇండ్ల స్థలాల కళ నెరవేరుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా యూనియన్ సభ్యత్వ కార్యక్రమం జరుగుతుందని, పాత్రికేయ సోదరులు సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని బయ్యన్న కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మెండె వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, నాయకులు మిర్యాల ప్రకాష్, ఏళ్ళ వెంకన్న, సూరెపల్లి సూర్యనారాయణ, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పనిలో పెట్టుకోవద్దు

### జిల్లా ఎస్‌పి కె. నరసింహ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పనిలో పెట్టుకోవద్దని జిల్లా ఎస్‌పి కె. నరసింహ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. నేపాల్ నుండి కానీ ఇతర రాష్ట్రాల నుండి కానీ మన జిల్లాకు పని నిమిత్తం వస్తూ ఉంటారు, ఇలాంటి వారిని పనిలో పెట్టుకోవడానికి ముందు, ఇండ్లు అద్దెకు ఇచ్చే ముందు వారి గత వివరాలు, నేర చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంట్లో పనివారిని పెట్టుకునే ముందు, ఇండ్లు అద్దెకు ఇచ్చే ముందు వారి వివరాలు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి వారి వివరాలను పోలీసు స్టేషన్ నందు నమోదు చేయించాలన్నారు. నేరాల నిర్మూలన, దొంగతనాల నిర్మూలనలో పోలీసు వారికి సహకరించాలన్నారు. ఇంట్లో పని మనుషులుగా చేరిన పనివారు దోపిడిలకు, దొంగతనాలకు, దాడులకు, అగాయిత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు, కేసులు నమోదు అవుతున్నట్లు వివరించారు. కొత్త వ్యక్తులను, గుర్తింపు లేని వారిని చేరదీస్తే వారి నుండి అపాయం సంభవించే అవకాశం ఉందని గుర్తుచేశారు. పథకం ప్రకారం పనిలో చేరి నేరాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. ప్రజల రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. అనుమానిత వ్యక్తుల సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు డయల్ 100కు, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712686026, 87126 86057కు సమాచారం ఇవ్వాలని కోరారు.



## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని కోర్టుల సముదాయంలో బార్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం నూతన కమిటీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి జంగిలి ఎల్లయ్యల ఆధ్వర్యంలో అసోసియేషన్‌కు వచ్చిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సీనియర్ న్యాయవాది చకిలం కొండల నాగేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఏసీ సౌకర్యాన్ని సీనియర్ న్యాయవాది ప్రతాప్‌రెడ్డి, వైఫై డిజిటల్ సౌకర్యాలను న్యాయవాది లింగంపల్లి అంజయ్యలు ప్రారంభించారు. కార్యక్రమంలో రాయారపు భాస్కర్, వెంకటేశ్వర్లు, ఈసరం కరుణాకర్, రాయారపు భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, కందిమళ్ల వెంకట్‌రెడ్డి, రమేష్, గుర్రం రామకృష్ణారెడ్డి, సుస్మిత, శ్రీదేవి, కొంక నిర్మల, ఆస్మాలు పాల్గొన్నారు.

## నేడు నలుగురు మంత్రులు ధాన్యం సేకరణపై సమీక్ష

**ప్రజాపక్షం/మునుగోడు:** రబీ ధాన్యం సేకరణ పరిస్థితిపై సమీక్షించేందుకు నలుగురు రాష్ట్ర మంత్రులు గురువారం ఉమ్మడి జిల్లాకు రానున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించనున్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపిన ప్రకారం, మంత్రులు ఉదయం 10.40 గంటలకు హెలికాప్టర్‌లో ఎన్జీ కళాశాల మైదానానికి చేరుకుంటారు. అనంతరం 10.45 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12 నుంచి 2గంటల వరకు ఉదయాదిత్య భవన్‌లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ, నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశానికి దరఖాస్తు



### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** 2026–27 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (రామంతపూర్, బేగంపేట) యందు 1వ తరగతి (డే స్కాలర్)లో ప్రవేశము కొరకు అర్హత కలిగిన గిరిజన (లంబాడ, ఎరుకల) విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది.01.06.2019 నుండి 31.05.2020 మధ్య కాలంలో జన్మించిన విద్యార్థిని విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ వారికి రూ.2లక్షలు, రూరల్ వారికి రూ.1లక్షా 50వేలు మించరాదన్నారు. పుట్టిన తేదీ ధృవీకరణ పత్రము మున్సిపల్ కార్పోరేషన్/మున్సిపల్ బోర్డు/తహశీల్దార్‌చే పొందియుండాలన్నారు. కులం, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రములు సంబంధిత తహశీల్దార్‌ల నుండి పొందాలన్నారు. దరఖాస్తు చేయదల్చిన వారు ఈనెల 12 నుండి సూర్యాపేట జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉచితంగా దరఖాస్తు పొందవచ్చన్నారు. ఈనెల 18లోపు దరఖాస్తును పూర్తి చేసి ఆధార్ కార్డు, పాస్‌ఫోటో జతపర్చి ఇవ్వాలని సూచించారు. ఇతర పూర్తి వివరాలకు సూర్యాపేట జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము నందు పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

## ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ఏఐసిసి సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సోలిపేట గ్రామంలో లబ్ధిదారు పల్స జ్యోతి శివలింగం ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బీరవోలు రవీందర్ రెడ్డి, నాయకులు చెరుకు వెంకన్న, గోగిరెడ్డి వెంకట్‌రెడ్డి, చందా గోపాల్, బొడ్డు రజిత, ఋషిపక జ్యోతి, సూర సత్యనారాయణ రెడ్డి, సూర వెంకట్‌రెడ్డి, తవిటి సైదులు, పావురాల నగేష్, చెరుకు విష్ణు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో బిజెపి ఆటలాడుతోంది

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థుల భవిష్యత్తుతో బిజెపి ప్రభుత్వం ఆటలాడుతోందని కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద నీట్ పరీక్షల రద్దు, ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే చివరికి పరీక్షలను రద్దు చేయడం వారి భవిష్యత్తుతో ఆటలాడటమేనని మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చే సిన బిజెపి ప్రభుత్వ విధానాలను యువజన కాంగ్రెస్ తీ వంగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ నా యుడు, బి. వినయ్, సుధీర్, వికాస్, అబ్బాస్, శ్రీకాంత్, అఖిల్, నరేష్, శివ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మిల్లులను పర్యవేక్షించిన సీఐ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పలు రైస్ మిల్లుల్లో ఐకేపీ కేంద్రాల్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులను డీఎస్‌వో వెంకటేశం, జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు బుధవారం రూరల్ సీఐ పీఎన్‌డీ.ప్రసాద్ ఆధ్వర్యంలో మిల్లుల వద్ద పర్యవేక్షిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పోలీసు బలగాలు బుధవారం రైస్ మిల్లుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేస్తున్నారు.

## దళితుల ఆర్థిక ప్రగతికే రుణాల పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దళిత వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ కార్పోరేషన్ పథకాలను అర్హులైన వారందరికి అందిస్తామని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను మండలంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వడపోత ప్రక్రియను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మొత్తం మూడు కేటగిరిల్లో 243 మంది అభ్యర్థుల అర్హతలను పరిశీలించి వారిని ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. అభ్యర్థులు ఎంచుకున్న ఎలక్ట్రిక్(ద్విచక్ర, ద్వివక్ర) వాహనాలు, పాడి పశువులు, సోలార్ పవర్ సిస్టమ్స్ వంటి యూనిట్ల గ్రౌండింగ్ కోసం తదుపరి చర్యలు చేపడుతున్నామన్నారు. బ్యాంక్ నిబంధనల ప్రకారం అబ్యర్థుల సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ కోసం ఆయా క్లస్టర్ బ్యాంక్ అధికారులకు బాధ్యతలు అప్పగించామని, రిపోర్ట్ రాగానే జిల్లా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌కు ఫైల్ పంపిస్తామని వివరించారు. సమీక్షా సమావేశంలో ఎంపీవో మాతంగి రమేష్‌తోపాటు వివిధ బ్యాంకుల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

# విద్యాభివృద్ధితోనే భవిష్యత్

### మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రభుత్వ పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యను సౌకర్యాలను వినియోగించుకునే తెలంగాణ సమాజం సుందరంగా నిర్మించడంలో సర్పంచులు క్రియాశీలకంగా వ్యవహరించాలని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్వీర్ మల్లిఖార్జున్‌రావు లు అన్నారు. విద్యాశాఖ వారోత్సవాల్లో భాగంగా బుధవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సర్పంచులు, కౌన్సిలర్ల కార్యశాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగాన్ని సమూలంగా మార్చాలన్న ఆశయంతో ఈ విద్యా సంవత్సరం నుంచి 100 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను కల్పించడంలోనూ సర్పంచులు ముందు వరుసలో ఉండి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తయారు చేయాలని వారు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ మండల వైద్యాధికారి సైదానాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాబోయే నెల రోజులపాటు సాగనున్న బడిబాట కార్యక్రమం ద్వారా బడిఈడు పిల్లందరిని బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రాధికదేశ్‌ముఖ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజీగౌడ్, మండల విద్యాధికారులు సైదానాయక్, చత్రునాయక్, వెంకటాచారి, కాటయ్య, బాలునాయక్, శ్రీనివాసరావు, పాతిమా, రిసోర్స్ పర్సన్లు కెవి సత్యనారాయణ, గొట్టె శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో పిల్లల నమోదు పెంచడానికి స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

### జిల్లా విద్యాధికారి కె. అశోక్

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి వికాసం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సిసిరెడ్డి విద్యాలయంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ బడుల నిర్వహణలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం పర్యావేక్షణ జరగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందరికి సమాన విద్యా లభిస్తుందని, 2026 పదవ తరగతి పరీక్షల ఫలితాలలో సూర్యాపేట జిల్లా 7వ స్థానంలో నిలవడం మనందరికి గర్వకారణమన్నారు. అందరి సమిష్టి రానున్న విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాలలో ఉండేందుకు ప్రణాళిక బద్దంగా కృషి జరుగుతుందని తెలిపారు. 202627 విద్యా సంవత్సరంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మధ్యాహ్న భోజనంతో పాటు రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. జిల్లా ఎంపివో రాంబాబు, డిఎల్‌పివో పార్థసారధి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపాలిటి కౌన్సిలర్లు ప్రభుత్వ బడి విద్యా పథకాలను ప్రతినెల సందర్శించి పరిశీలించాలని, పిల్లల నమోదు హాజరు శాతం పెరుగుదలకు, బడిఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు చూడాలని కోరారు. విద్యా వారోత్సవాలు అవగాహన శిక్షణ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి సలీంషరిఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అన్ని మండలాల విద్యాధికారులు శ్రీనివాసరావు, డిఆర్‌పివి రమేష్, ఉపాధ్యాయులు ఖాజమియా, బడుగుల సైదులు, పద్మ, విజయ, కోదాడ నియోజకవర్గ సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పంటమార్పిడిపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మునగాల:** రైతులు పంటమార్పిడిపై అవగాహన కలిగి ఉండాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్థి విభాగం అధిపతి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మితిమీరిన యూరియా వాడకం వల్ల కలిగే అనార్థాలపై రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయం, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను ఎక్కువగా సాగు చేయాలని రైతులకు వివరించారు. శాస్త్ర వేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ వానకాలం సాగుకు అనువైన వరి, పెసర రకాలను, నేల సారం పెంచే పద్ధతులను వవరించారు. మడంల వ్యవసాయ అధికారి బుంగరాజు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సొసైటీలలో జనుము, జీలుగ సాగు విత్తన లభ్యత, వానాకాలం సాగు విధి విధానాల పై రైతులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా గురవయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి మహితారెడ్డి, ఉద్యానవన విస్తరణ అధికారి అనిల్, కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్ సాయికృష్ణ, సాయి కుమార్, అభ్యుదయ రైతులు రణబోతు వీరారెడ్డి, సుమారు 65 మంది రైతులు పాల్గొన్నారు.

## శుభాకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



**ప్రజాపక్షం/అనంతగిరి:** కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ బుధవారం మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో పలు శుభాకార్యాలకు హాజరయ్యారు. జొన్నగడ్డల సైదులు సైదమ్మ వారి కుమారుడు నవీన్, మనీషా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి వివాహ వేడుకతో పాటు గ్రామంలో చారుగండ్ల సైదులు రజనీల కుమార్తె శృతి, కుమారుడు సాయిరాం ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను దీవించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కంటు శ్రీకాంత్, సంపెట ఉపేందర్, వార్డు సభ్యులు బుర్ర నాగరాజు, బొడ్డపల్లి ప్రవీణ్, శెట్టి కుటుంబరావు, రేపూరి శ్రీను, సంపంగి రాములు, బుర్ర వెంకన్న, పెద్దగొల్ల వెంకన్న, కంటు గోపి, భద్రయ్య పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా చూసుకోవాలి



**ప్రజాపక్షం/చివ్వెంల :** ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు అన్నారు. బుధవారం మండలంలోని గుంజలూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో కూలీలు కీలకంగా పనిచేస్తున్నారని అన్నారు. వారి ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గ్రామ పంచాయితీ బాధ్యతని చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా తగినంత నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి, మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ పెద్ద అంజయ్య గౌడ్, నాయకులు దొనకొండ మహేష్, సుంకరి ఉపేందర్, గుండు నరసింహారావు, వీరబోయిన వీరయ్య, కొప్పు వీరస్వామి గౌడ్ పాల్గొన్నారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామానికి చెందిన ఆకుల బాలమణి, బుర్ర సత్తమ్మ, మొహమ్మద్ గోరేబిలు ఇటీవల మరణించడంతో బుధవారం వారి కుటుంబాలను మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున మూడు కుటుంబాలకు రూ. 15వేల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మణికంఠ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు పురుషోత్తం, వైస్ చైర్మన్ భరత్, కోశాధికారి విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బలోపేతం చేయడానికి తమకు తోడ్పాటు నందించాలని ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం విద్యా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూకల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న పేద విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రోత్సహకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నూకల కవితావేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు త్రాసు వెంకటరమణ, నాగరాజు, రవీందర్, గుమ్మడి నరేష్, నాగరేఖరాణి, అరుంధతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతలపాలెం నూతన ఎస్ఐగా పరమేష్



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పి.పరమేష్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన సందీప్ రెడ్డి విఆర్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేళ్లచెరువులో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ తన ప్రథమ కర్తవ్యమన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు రకాల ప్రమాదాలు, అనారోగ్యాలతో వైద్యసేవలు పొందిన 75 మంది లబ్ధిదారులకు చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మాజీ జడ్పిటిసి బిక్షం, సవరాల సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, తాహేర్, తూడి నర్సింహారావు పాల్గొన్నారు.

## ప్రవేశాల కోసం దరఖాస్తులు

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండలంలోని గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 13 నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25వరకు ఆన్‌లైన్‌లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇంటర్ మొదటి సంవత్సరంలోని మొత్తం నాలుగు గ్రూపులలో 120 సీట్లు ఉన్నాయన్నారు. వాటిలో ఎంపిసి, బైపిసి, సిఈసి, ఏసీఓ గ్రూపులలో 40 సీట్ల చొప్పున ఉన్నట్లు వివరించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థినీలకు హాస్టల్ వసతి ఉన్నట్లు తెలిపారు.

## బిసి గురుకులాల అడ్మిషన్లకు మే16 వరకు గడువు పొడిగింపు

**ప్రజాపక్షం/నందికొండ :** ఎంజేపీ బీసీ గురుకులాల్లో ఇంటర్మీడియట్,డిగ్రీ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు గడువును మే 16 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు.మే12తో ముగియాల్సిన ఆన్‌లైన్ దరఖాస్తు గడువును విద్యార్థులు,తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు పొడిగిస్తూ ఎంజేపీ సెక్రటరీ సైదులు ప్రకటన విడుదల చేశారని ఆయన చెప్పారు.ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని,బిసిగురుకుల విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.కోర్సులు,అర్హతల వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌లో చూడాలని,చివరి తేదీ కోసం ఎదురుచూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు.

## ఎన్‌జి కళాశాల డిగ్రీ ప్రవేశాల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నాగార్జున ప్రభుత్వ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని అకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్ తెలిపారు.ఈమేరకు బుధవారం ప్రగతి పాలన విద్యా వారోత్సవాలలో భాగంగా అడ్మిషన్ బ్యానర్ ను,పోస్టర్ ను అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు.దోస్త్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా విద్యార్థులు తమకు నచ్చిన కోర్సుల్లో చేరవచ్చని ఆయన పేర్కొన్నారు.కళాశాలలో బిఏ,బికాం,బిఎస్‌సి వంటి సంప్రదాయ కోర్సులతో పాటు ఆధునిక అవసరాలకు అనుగుణంగా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్,బిజినెస్ అనలిటిక్స్ వంటి రీస్ట్రక్చర్డ్ కోర్సులను కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.బిఏ హిస్టరీ, ఎకనామిక్స్,పొలిటికల్ సైన్స్,తెలుగు,ఇంగ్లీష్ వంటి వివిధ కాంబినేషన్లు బికాం కంప్యూటర్ అప్లికేషన్స్,బిజినెస్ అనలిటిక్స్, బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్.బిఎస్‌సి ఫిజికల్ అండ్ లైఫ్ సైన్సెస్ మ్యాథమెటిక్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ,బాటనీ,జువాలజీతో పాటు మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ కోర్సులు.ప్రొఫెషనల్ కోర్సులు బిబిఏ,బీసీఏ ఈ నెల 14న సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.ఈనెల 15 నుండి 23 వరకు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు,తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్ వివిధ విభాగాల అధ్యక్షులు డాక్టర్ భట్టు



కిరీటం,డాక్టర్ వైవిఆర్ ప్రసన్న కుమార్,లెఫ్టినెంట్ సుధాకర్,ఎన్.కోటయ్య,నాగరాజు, శివరాణి ఇతర అధ్యాపకులు,పాల్గొన్నారు.

**లెక్చరర్ గిరి కుటుంబాన్ని ఆదుకున్న టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్**

గుండె పోటుతో మరణించిన నాగార్జున ప్రభుత్వ కళాశాల లెక్చరర్ గౌడుగు గోవర్ధన్ గిరి మరణాంతరం అతని కుటుంబానికి నాగార్జున ప్రభుత్వ కళాశాల సిబ్బంది నుంచి 2లక్షల57వేల 600 రూపాయలను,స్టేట్ గెస్ట్ యూనియన్ నుంచి 50 వేల రూపాయలను సేకరించారు.సేకరించిన 3లక్షల7 వేల 600 రూపాయలను బుధవారం నివేష్ ప్లస్ పాలసీ ద్వారా అతని కూతురు గౌడుగు సాయి రాఘవి పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.గౌడుగు గోవర్ధనగిరి కుటుంబాన్ని సర్జరీ సమయంలో మరణాంతరం ఆదుకున్న బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంస్కరణలతో సవాళ్లకు పరిష్కారాలు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రపంచం ప్రస్తుతం మార్పుల దశలో,విద్యారంగం సైతం పరివర్తనకు మినహాయింపు కాదని ఈమారుతున్న కాలంలో భారతదేశానికి ఉన్న నిజమైన సంపద,యువత అని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎంజీయూలో సిలబస్ సంస్కరణలు పై డిగ్రీ అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచం ప్రస్తుతం మార్పుల దశలో, విద్యారంగం సైతం పరివర్తనకు మినహాయింపు కాదని ఈమారుతున్న కాలంలో భారతదేశానికి ఉన్న నిజమైన సంపద, యువత అని, రాబోయే రెండు, మూడు దశాబ్దాలు అపారమైన మానవ వనరులతో భారతదేశానికి స్వర్ణయుగాన్ని అందించే గొప్ప అవకాశమని, సంస్కరణలతోనే సవాళ్లకు పరిష్కారాలు సాధ్యమని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో నెరవేరిన సొంతింటి కల

### మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**ప్రజాపక్షం/చండూరు :** కాంగ్రేస్ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో పేదోటి సొంతింటి కళ నేరవేరుతుందని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీలోని 7 వార్డులో జెల్ల నాగరాజుకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంను బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మున్సిపల్ కమీషనర్ మల్లేశంతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారిచంద్రశేఖర్ , బుషిపాక వాసు, జెల్ల ధనమ్మశ్రీనివాసులు , కోడిసు ష్మావెంకన్న, కోఆప్షన్ సభ్యులు మొగుదాల సత్తమ్మ , షేక్ సలీమా, వార్డు ఆఫీసర్లు జి.శ్రీరాములు, రమే ష్ పాల్గొన్నారు.



## ఉన్నత విద్యతో గ్రామాలకు గుర్తింపు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** గ్రామాల్లో ఉన్నత విద్యావంతులు పెరిగితే అభివృద్ధితో పాటు ప్రత్యేక గుర్తింపు కూడా లభిస్తుందని మాజీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంభయ్య అన్నారు. నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యావారోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన గ్రామోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.డిగ్రీవిద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు,జీవన విలువలు అలవర్చుకుంటే గ్రామీణ యువత ఉపాధి, చైతన్యంలో ముందుంటారని పేర్కొన్నారు. ఉన్నత విద్యతో కమ్యూనికేషన్,కొలాబరేషన్,క్రిటికల్ థింకింగ్ వంటి సామర్థ్యాలు పెరుగుతాయని తెలిపారు.ఈ సందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు చదువుతున్న పూర్వ విద్యార్థిని పి.మౌనికను సన్మానించారు. కార్యక్రమానికికళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాద య్య అధ్యక్షత వహించగా,కె.హరిత సమన్వయకర్తగా వ్యవహరించారు.వైస్ ప్రిన్సిపాల్ నాగు,మారపాక నర్సయ్య ,ఉత్తరమ్మ,అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,డాక్టర్ శ్రీనివాసాచారి,శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, శివశంకర్,ఉపేందర్ రవీందర్,సుభాషిణి, సిబ్బంది వెంకన్న, కార్తీక్ పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన అవసరం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** సమగ్ర ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన అవసరమని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ. కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ భూముల ఉత్పాదకతను పెంచుకోవాలంటే మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలన్నారు. అలాగే సమగ్ర ఎరువుల వినియోగంలో భాగంగా పచ్చి ఎరువులు వాడకం వల్ల కలిగే లాభాలను వివరించారు. పచ్చి ఎరువుల వల్ల భూమి సారవంతం పెరగడం, నేల నిర్మాణం మెరుగుపడడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గణేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శోభ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి ఎస్ఐగా శ్రీకాంత్ గౌడ్

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** గరిడేపల్లి మండల నూతన ఎస్ఐగా శ్రీకా ంత్ గౌడ్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆత్మకూర్(ఎస్) పోలీస్ స్టేషన్‌లో పని చేసి ఇటీవల బదిలీలో మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే తన ధ్యేయమన్నారు. బాధితులకు అండగా ఉండి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరిస్తానన్నారు. అంతకు ముందు ఆయనకు సిబ్బంది ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** 2025–26 సంవత్సరానికి ఎస్‌సి కార్పొరేషన్ లో వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 14న మున్సిపల్ కార్యాలయంలో మౌఖిక ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూలబ్ధిదారులు ఒరిజినల్ ధ్రువపత్రాలు,ఒక సెట్ జిరాక్స్ పత్రాలు,దరఖాస్తూ ఫారం,ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోతో విధిగా హాజరుకావాలని సూచించారు.

### అధిక సామర్థ్యం గల గోదాములను సిద్ధం చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా సామర్థ్యం గల గోదాములను సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. బుధవారం కలెక్టర్ దివాకర టిఎస్ ఖమ్మం త్రీటౌన్‌లోని వ్యవసాయ మార్కెట్ నందు మొక్కజొన్నల నిల్వల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న గోదాములకు తరలింపు రవాణాను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మిర్చి, పత్తి మార్కెట్లలో మొక్కజొన్న నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సదుపాయాలకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి గోదాంకు ముమ్మరంగా తరలింపు చేపట్టాలన్నారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాలు కలుగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచి లారీల అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. లారీలు వచ్చిన వెంటనే మొక్కజొన్న దించుకునేలా చూడాలన్నారు. జిల్లాలో అం దుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు స్టోరే జీ గోదాములను గుర్తించి పూర్తి స్థాయి లో వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. నిల్వ సామర్థ్యాన్ని పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని మొక్కజొన్న నిల్వ, రవాణా ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కె ట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, సంబంధిత శాఖల అధికారులు, మార్కెటింగ్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా సైదిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల నూతన ఎస్ఐగా ఎ.సైదిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. గతంలో మిర్యాలగూడెం వన్‌టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై నేరేడుచర్లకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ రవీందర్ బదిలీపై సూర్యాపేట విఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎ.సైదిరెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అక్రమ కార్యకలపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరిస్తామన్నారు. పట్టణ ప్రజలందరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు.

## బీర్ల అయిలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/గుండాల :** ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాడి రైతుల ఇంటి మహాలక్ష్మీ గా వెలిగి, గత పదేళ్లుగా నష్టాల సుడిగుండంలో చిక్కున్న నార్ముల్ డైరీకి ఎన్‌డిడిబి ద్వారా పూర్వ వైభవం ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య చిత్రపటానికి గుండాల మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పొడిశెట్టి వె ంకన్న ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వ నపర్తి యాదగిరి, సర్పంచ్ ఐలయ్య, ఉప స ర్పంచ్ సాయిప్రసాద్, వార్డు సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో కేంద్రం ఆటలాడుకోవడం మానుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం మానుకోవాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.షోయబ్ అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థుల జీవితాలను నా శనం చేస్తుందని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా 23లక్షల మంది విద్యార్థులు ఎంతో శ్రమించి పరీక్షకు సిద్ధమైతే కేవలం కేంద్ర నిర్లక్ష్యం వల్ల పేపర్ లీక్ కావడం బాధాకరమన్నారు.కార్యక్రమంలో శ్రీకాంత్, నాంపల్లి ఏసు, చిలుముల పరమేష్,రాంబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత వీల్ చైర్స్ పంపిణీ

### మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** లైన్స్ క్లబ్ ఆఫ్ పోచంపల్లి ఆధ్వర్యంలో అర్హులైన ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తులకు ఉచిత వీల్ చైర్స్ పంపిణీ చేసి మానవత్వం చూపారని మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పద్మశాలి వేదిక వద్ద జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ స్పాన్సర్స్ సహకారంతో జోసెఫ్ జెస్సి రూ.10 లక్షలను వెచ్చించి 30 వీల్ చైర్స్‌ను కొనుగోలు చేసి 30మంది ఫిజికల్లీ డిజేబుల్ వ్యక్తులకు అందజేసి చేయూతనిచ్చారు. మండల వ్యాప్తంగా ఆర్థిక స్తోమత లేని అర్హత గల అంగవైకల్యం మానసిక వైకల్యం గల వ్యక్తులు ఇంకా ఎవరైనా ఉన్నా తమకు వివరాలు చెప్పాలని వారికి కూడా కావలసిన పరికరాలను త్వరలోనే అందజేస్తామని నిర్వాహకులు ఈ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు దాత జోసెఫ్ జెస్సి, లైన్స్ క్లబ్ ఆఫ్ పోచంపల్లి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంజెఎఫ్ ఎండి ఆవుల గోపాలరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్స్ రేపాల మదన్ మోహన్, ఆర్కే ప్రసాద్, కోడి సతీష్ కుమార్, సెక్రెటరీ చిలుకూరి రామకృష్ణ, ప్రోగ్రాం ఆర్గనైజర్ పసలపూడి ఝాన్సీ రాణి, లైన్స్ క్లబ్ ఆఫ్ పోచంపల్లి అధ్యక్షులు ముసుకూరి నరసింహ సెక్రెటరీ రాపోలు వేణు ట్రెజరర్ కర్నాటి నరసింహ, ఉపాధ్యక్షులుగా బండారు లక్ష్మయ్య రామిడి యాదిరెడ్డి దుద్యాల రామకృష్ణ మంగళపల్లి రమేష్, రామిడి నరేందర్ రెడ్డి, గంజి బాలరాజు, రచ్చ భాస్కర్, కూరపాటి స్వామి, ఏలే హరిశంకర్, డాక్టర్ సీత భాస్కర్, కేసారం బాల్ రెడ్డి, వనం మన్మోహన్, సంగెం నవీన్, కుడికాల రామనరసింహ, రామిడి వెంకట్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, భోగ రమేష్, బొద్దుల పాండు, సిద్ధ గొని రాజమల్లేష్ గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీసీతారామాంజనేయ లక్ష్మణకీర్తి ద్వజస్తంబ మహోత్సవం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని బక్కయ్యగూడెం గ్రామంలో శ్రీ సీతరామంజనేయ స్వామి లక్ష్మ ణ కీర్తి ధ్వజస్తంబ, కనకదుర్గ, ముత్యాలమ్మ శిఖర ప్రతిష్ట మహోత్సవం బుధవారం సీతారామంజనేయ గ్రామ కమిటి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి వెంకటరమణ, సత్యనారాయణ శర్మ, జొన్నబట్ల కిషోర్ శర్మ, దివేదుల రవి శర్మ, జొన్నభట్ల వెంకటేష్ శర్మ, బాచుమంచి షణ్ముకశర్మల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పూణ్యాహావచనం, పంచగవ్య ప్రాసన, యాగశాల పూజలు, హోమాలు, అంకురారోహణ, మంత్రపుష్ప నీరాజనం, శ్రీరామ తారక సుదర్శన హోమం, చండీ హోమం, ధాన్యపుష్ప, శయ్యాధివాసములు, రక్షాహోమములు, నవరత్నాదిన్యాసం కార్యక్రమాలను నిర్వహించి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలనుండి ఇంటి ఆడపడుచులు, బంధుమిత్రులు రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం దేవాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.



## త్వరితగతిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### లారీల కొరత లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలి

### తరుగు పేరుతో రైతుల ధాన్యంలో కోత విధించొద్దు....మైనోద్దీన్

**ప్రజాపక్షం/డిండి:** రైతులకు ఇబ్బందులు కల్పించకుండా త్వరితగతిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన స్థానికంగా మాట్లాడుతూ లారీల కొరత లేకుండా అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని, తరుగు పేరుతో రైతుల ధాన్యంలో కోత విధించొద్దని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట రైతులకు అడుగడుగున అడ్డంకులు సృష్టించకుండా రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అంతరాయం లేకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. వేసవి ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు చలవ పందిళ్ళు వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. మిల్లర్లు రైతుల ధాన్యం దిగుబడి చేసుకునే విషయంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం లారీల్లో ఆన్‌లోడ్ చేయాలని అన్నారు. వర్షాలు వచ్చే వీలున్న నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



# సిపిఐ నేత అనంతుల సోములు మృతి : నేతల నివాళి

**ప్రజాపక్షం/ సూర్యాపేట :** సూర్యాపేట పట్టణ మాజీ సిపిఐ నాయకుడు, గీత పనివారల సంఘం నాయకుడు అనంతుల సోములు బుధవారం గుండెపోటుతో మరణించారు. ఆయన సేవలను కొనియాడుతూ, సిపిఐ పట్టణ కమిటీ విప్లవ జోహార్లు అర్పించింది. సిపిఐ పట్టణ కమిటీ పక్షాన సోములు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ అనంతుల సోమయ్య పార్థివ దేహానికి సూర్యాపేట పట్టణ కమిటీ పక్షాన పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ జెండా కప్పి నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు, బొమ్మగాని శ్రీనివాస్, దోరె పెల్లి శంకర్, చామల అశోక్ కుమార్, అనంతుల మల్లేశ్వరి, ఎండి పాషా, అడ్వకేట్ దోరెపెల్లి రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. సోములు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బొమ్మగాని ప్రభాకర్ సంతాపం**

సూర్యాపేట పట్టణ కమ్యూనిస్టు పార్టీ మాజీ సహాయ కార్యదర్శి, సూర్యాపేట పట్టణ గీతపనివారల సంఘం నేత అనంతుల సోములు మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ సంతాపం తెలిపారు. సోములు మృతి బాధాకరమన్నారు. గీతపనివారల సంఘం రాష్ట్ర నేత బొమ్మగాని వెంకటయ్య నాయకత్వంలో సూర్యాపేట కమ్యూనిస్టు పార్టీ, గీతపనివారల సంఘం క్రియాశీల ఉద్యమాలలో చురుకైన పాత్రపోషించారని కొనియాడారు. సోములు తల్లి శాంతమ్మ సిపిఐలో చురుకుగా పాల్గొనేవారని, తల్లి అడుగుజాడల్లో నడిచిన సోములు సిపిఐ, గీత పనివారల సంఘ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించారని, ఆయన మృతి సూర్యాపేట పట్టణ సిపిఐ, గీతపనివారల సంఘానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతపనివారల సంఘం పక్షాన సోములు కుటుంబ సభ్యులకు బొమ్మగాని ప్రభాకర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/అనంతగిరి:** తెలంగాణ శబరిమల అనంతగిరి అయ్యప్ప స్వామి సన్నిదిలో 2026 సంక్రాంతి పండుగ నుండి ప్రారంభమైన ప్రతి బుధవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమంను పాలారం గ్రామానికి చెందిన మట్టపల్లి వీరబాబు కళ్యాణి దంపతులు ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్న అన్నదానం చాల గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు రమేష్, సాతులూరి కిరణ్‌కుమార్, బాణోతు ఉపేందర్‌నాయక్, కుక్కడపు గోపాలకృష్ణ, శివాజీనాయక్, దొంతగాని సోమయ్య పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్‌కు వినతి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని మోదుగుకుంట గ్రామపంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరుతూ గ్రామ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గ్రామ అభివృద్ధి కావలసిన నిధులు మంజూరు చేస్తానని ఆమె ఇచ్చారని సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, మండల ఓబీసీ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం సీనియర్ సభ్యురాలు పాతకోట్ల మంగమ్మ మృతి

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉద్యోగుల సంఘ సీనియర్ సభ్యురాలు, ఫ్యామిలి పెన్షనర్ పాతకోట్ల మంగమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆమె మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గుండు అనంతరాములు, ఎండి ఖలీల్అహ్మద్, ఎండి ఇబ్రహీం, డి.అంజయ్య, వేపూరి రాములు, ఎండి జానిమియా, డి.వీరయ్య, విజయమ్మ, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గౌడ రిజర్వేషన్ షాపుల్లో బినామీల రాజ్యం

### అధికారులు సోదాలు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** లిక్కర్ షాపుల కేటాయింపుల్లో గౌడ కులస్థులకు ప్రభుత్వం కల్పించిన 15శాతం రిజర్వేషన్లు పక్కదారి పడుతున్నాయని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ రిజర్వ్ షాపులు కేవలం పేరుకే గౌడ వ్యక్తులపై ఉన్నాయని, తెరవెనుక అంతా బినామీలు, సిండికేట్ వ్యక్తులే నడిపిస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల పేర్ల మీద షాపులు తీసుకోని, అసలు వ్యక్తులు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారని విస్మయం వ్యక్తం చేశారు. కనీసం ఇంటి అద్దె కూడా కట్టలేని వారు కోట్ల విలువైన మద్యం వ్యాపారం ఎలా చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఐటీ, ఎక్సైజ్ శాఖలు రంగంలోకి దిగి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, దొనేటి శేఖర్, బంటు సైదులుపాల్గొన్నారు.